నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
గురువారం | ఫిబ్రవరి 27, 2025 | www.navatelangana.com

రేపు ఉద్యోగ మేళా

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

3 ప్రైవేటు సంస్థలో ఖాళీగా ఉన్న 300 ఉద్యోగాలకు ఈ నెల 28న (శుక్రవారం) ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిని మైత్రి ప్రియ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ సమీపంలోని శ్రీ విజయ పటిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,బీఎస్ ఎస్ మైక్రో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ధ్రువంత్ పొల్యూషన్ కంపెనీలలో ఖాళీగా పోస్టులు ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ చదివిన నిరుద్యోగులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో ఈ నెల 28వ తేదీ ఉదయం 10 . 30 గటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు తమ బయోడేటా తో హాజరై ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.10,000 నుంచి రూ. 20 వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు.

ముమ్మరంగా ఎన్‌హెచ్ 167ఎన్ రోడ్డు పనులు

- దుమ్ములేస్తున్న వైనం
- ఇబ్బందుల్లో వాహనదారులు, ప్రయాణికులు



నవతెలంగాణ- గండీడ్

మహబూబ్‌నగర్ నుంచి తాండూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ఎన్‌హెచ్ 167ఎన్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. అయితే అంచన్ పల్లి గేటు సమీపంలో టోల్ ప్లాజా పనులు కోసం రాయిపిండి వేశారు. దీంతో రోడ్డుపై వాహనాలు నడుస్తుంటే దుమ్ములేచి ప్రయాణాలకు ఇబ్బందులు కలిగిస్తోంది. మండల పరిధిలోని గ్రామాలకు ఎన్‌హెచ్ 167ఎన్ ప్రధాన రహదారి కావడంతో జిల్లా కేంద్రంలోని వివిధ విద్యాసంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రిలు, ప్రముఖ వ్యాపార షాపులు ఉండటంతో నిత్యం వాహనదారులతో రద్దీగా ఉంటుంది. రోడ్డుపై ప్రయాణం చేస్తుంటే దుమ్ము ధూళితో పొగ మంచులా కనిపిస్తుంది. ఈ రోడ్డుపై ప్రజలు ప్రయాణించాలంటే ఆరోగ్య సమస్యలు, శ్వాసకోస వ్యాధులు వస్తాయెమోనన్న భయంతో జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఒక పక్క రహదారి పనులు జరుగుతున్నప్పటికీ మరో పక్క దూలి కారణంగా ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్న పరిస్థితి. ఈ ధూళి వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు కూడా కనిపించపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పనులను అధికారులు పర్యవేక్షించకపోవడం వల్ల ఎలాంటి నిబంధనలు పాటించడం లేదని అంచన్పల్లి గ్రామస్తులు వాపోతున్నారు. వాస్తవానికి రాయి పిండి వేసిన తరువాత ఆ రోడ్డుపై కాంట్రాక్టర్ నీటిని చిలకరించాల్సి ఉంది. అలా చేస్తే దూళి పైకి వచ్చే అవకాశం ఉండదు. కానీ అలా చేయలేదు. దీంతో దుమ్ములేచి పొగ మంచును తలపిస్తుంది. ఈ పొగ, ధూళితో స్థానికులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరించడంతో పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి రహదారిపై వాటర్ సర్వీస్ చేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



నవతెలంగాణ - బాలానగర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకొని బుధవారం బాలానగర్ మండలకేంద్రంతో పాటు మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఉదయం 5గంటల నుంచి ఆలయాలలో అభిషేకాలు నిర్వహించారు. బాలానగర్ మండల కేంద్రంలో శివాలయంలో మాజీ సర్పంచ్ వీరప్ప కుటుంబ సభ్యులు శివాలయంలో అఖండభిషేకం నిర్వహించారు. బాలానగర్ మండల కేంద్రంలో నివసిస్తున్న బీహార్, రాజస్థాన్, అస్సాం, బెంగాల్ వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఆలయాలలో పూజలు నిర్వహించారు. బాలానగర్ మండలంలోని ఉడిత్యాల, ఉమామహేశ్వరం దేవాలయంలో చిన్నరేవెల్లి, రంగారెడ్డి గూడా, చెన్నై వెళ్లి తదితర గ్రామాలలోని శివాలయాలలో భక్తులు పూజలు నిర్వహించారు.

ఘనంగా మహాశివరాత్రి



నవతెలంగాణ - నవాబ్ పేట

పర్వదినం సందర్భంగా భక్తులు ప్రతి సంవత్సరం ఉపవాసదీక్ష ఉంటూ రోజంతా శివనామ స్మరణతో నియమ నిష్టలతో శివయ్యని తలుచుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తిశ్రద్ధలతో ఒక్కపొద్దులు ఉండి శివుని దర్శించుకుని ఒకపొద్దులు పూర్తిచేస్తారు.బుధవారం ఏం గ్రామంలో చూసిన ఒక్కపొద్దులు ఉండి శివాలయాలలో భక్తులు తమ కోరిన కోరికలను తీర్చాలని శివుని దర్శించుకునేందుకు బారులు తీరారు. ఎక్కడ చూసినా శివ భక్తులు తమ భక్తిశ్రద్ధలతో సర్వం శివమయం అంటూ కోరిన కోరికలను తీర్చాలని శివుని దర్శించుకున్నారు. మండలంలోని ఏ గ్రామంలో చూసిన శివ భక్తులు ఒక్కపొద్దులతో ఉంటూ సాయంకాలం శివాలయాలలో శివయ్యను భక్తులు దర్శించుకున్నారు.నవాబుపేట మండల కేంద్రములో గ్రామ పెద్దలు శివభక్తుల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శివనామ స్మరణతో ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవ తెలంగాణ - మదనాపురం

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ప్రజలు మహాశివరాత్రి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పలు పూజలు చేసి మొక్కుబడులను చెల్లించారు. ఆది దేవుడిగా భావించే శివుడిని దర్శించుకునేందుకు అత్యంత భక్తిశ్రద్ధలతో దేవాలయాల్లో క్యూలు కడుతూ అర్చనలు చేయించారు. జాగరణలు ఉండే వారికోసం ఆలయాల్లో స్క్రీన్లు ఉపయోగించారు. మండలంలోని ఆయా పార్టీల మాజీ ప్రతినిధులు, నాయకులు ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.



క్యాలెండర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్ గౌడ్ టీపోపా క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచుకుని బుధవారం అయ్యప్ప గుట్టపై గల శివమా ర్కండేయ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. తెలంగాణ పద్మశాలి ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టీపోపా) రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కళ్యాణ మండప నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయకులు తిరుమల వెంకటేష్, బిజ్జ శంకర్, దాసు వెంకటేష్, జన్ను వెంకటేష్, పల్లాటి బాలరాజు, పల్లాటి బుచ్చన్న, పల్లాటి తారకం, కోడి రాజశేఖర్, టీపోపా జిల్లా అధ్యక్షులు భీంపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి బోగం నాగరాజు, దాసు పద్మనాభుడు, బిజ్జ విశ్వనాథం, కోడి సుకుమార్, కొంగరి సత్యనారాయణ, కొంగరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎల్‌బీసీ ఘటన ప్రభుత్వ నిర్లక్ష్యమే..!

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు దగ్గర జరిగిన ఘటనకు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ. సాగర్ ఆరోపించారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం కిల్లె గోపాల్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగానే ఎస్ఎల్బీసీ ఘటన జరిగిందని, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా టన్నెల్ తవ్వడం దానికి నిపుణుల సూచనలు, సలహాలు ఉంటే ఎందుకిలా జరిగిందో ప్రభుత్వం పరిశీలించాలని డిమాండ్ చేశారు. 8 మంది కార్మికులు సజీవంగా రావాలని కోరారు. జిల్లాలో అనేక సమస్యలు పేరుకపోయాయని ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, రైతు భరోసా , రూ.2 లక్షల రుణమాఫీ అందరికీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేసిన విషయాన్ని ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్ర ప్రజానీకాన్ని మభ్యపెడుతున్నారని, బడ్జెట్ తీసుకురాకుండా డైవర్ట్ చేసే అంశాలను మాట్లాడటం తగదని హితవుపలికారు. జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు నిర్వహించాలని క్యాడర్కు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి ఆరు గ్యారెంటీ లపై, రెండు లక్షల రుణామాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, స్థానిక సమస్యల పై సర్వే నిర్వహించి ప్రజానీకాన్ని కదిలించి పోరాటాల్లో దింపాలని కోరారు. ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , వీ పద్మ, కె మోహన్, చంద్రకాంత్ ,రాజ్ కుమార్, జగన్, దిప్లా నాయక్ , నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్ బాల్ సెలక్షన్స్

- 190 మంది బాల, బాలికలు హాజరు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో బుధవారం రాష్ట్రస్థాయి యూత్ బాస్కెట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. 80 మంది బాలికలు, 110 మంది బాలుర హాజరయ్యారు. ఈ సందర్భంగా సెలక్షన్స్ ను జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్యాట్రన్, ప్రముఖ న్యాయవాది మనోహర్ రెడ్డి , ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్య క్షులు ఎస్పీ. వెంకటేశ్ ప్రారం భించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆయన మాట్లాడుతూ రానున్న జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో మెరుగైన ప్రతిభ కనబరచాలని కోరారు. జాతీయ, అంతర్జాతీ యస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మక్సూద్ బిన్ అహ్మద్ జాకీర్ మాట్లాడుతూ పుదుచ్చేరిలో ఏప్రిల్ 9వ తేదీ నుంచి 16 వరకు 40వ యూత్ నేషనల్ బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ ఉంటుందని తెలిపారు. తెలంగాణ బాల, బాలికల జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నసరుల్లా హైదర్ చైర్మన్ మీర్ అర్తర్ అలీ. ఉపాధ్యక్షులు సయ్యద్ షరీఫ్ అలీ , సుబాన్ జి , కార్యనిర్వాహక కార్యదర్శి మీర్ ఖాలిర్అలీ, కోశాధికారి ఎండి. ఇలియాజ్, ఫిజికల్ డైరక్టర్ ముకర్రం పాల్గొన్నారు.

ఏడాదిన్నర నుంచి..

ఖాళీగా ఎంపీపీ, జెడ్పీటీసీ కుర్చీలు

- ప్రజాసమస్యలు పరిష్కారమయ్యేదెప్పుడు?
- ఇబ్బందుల్లో ప్రజలు





నవ తెలంగాణ- బాలానగర్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ దేశాలలో తిరిగి తమ రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టాలని ఆయా దేశాల్లో పెట్టుబడిదారులను కోరుతున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు గ్రామాలలో మౌలిక సదుపాయాల కోసం సర్వేలు నిర్వహిస్తున్నారు. రేషన్ కార్డుల కోసం మీ సేవల వద్ద ముప్పు తిప్పలు పడుతున్న ప్రజలు కొత్తవి ఇవ్వటం లేదు. పాత కార్డులో మార్పులు చేర్పులు చేయడం లేదు. తహసీల్దార్‌ను కోరగా మీ సేవలో దరఖాస్తు పెట్టుకోండి లేదా మాకు రాతపూర్వకంగా రాసి ఇవ్వండి అని సమాధానం. మండలాలలో ఎంపీపీ. జెడ్పీటీసీ కుర్చీలు మాత్రం భర్తీ కాకపోవటంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. బాలానగర్ మండల లో 37 గ్రామపంచాయతీలు 20 సరిహద్దు గ్రామాలు ఉన్నాయి తమ సమస్యలు చెప్పుకుందామంటే ఎంపీపీ , జెడ్పీటీసీలు లేరు. సర్పంచులు లేరు తమ సమస్యలు తెలుసుకోవడానికి కారి ప్రభుత్వ కార్యాలయాలకు వెళితే అధికారులు అంతా ఆన్‌లైన్ మహిమ మీ సేవలో దరఖాస్తు చేసుకోండి అని సమాధానం. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో రెండు మాత్రమే ఫుల్ ఫీల్ గా పనిచేస్తున్నాయి. రేషన్ కార్డుల కోసం గ్యాస్ కోసం మహిళా స్వయం వృద్ధి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చెప్పుకోవటానికి ఎంపీపీ,జెడ్పీటీసీలు, సర్పంచులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల దగ్గరికి వెళ్లగా ప్రస్తుతం మాకు ఎలాంటి సమాచారం ప్రభుత్వం నుంచి రాలేదని మేము ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులు రేషన్ కార్డు మార్పులు చేర్పుల కోసం రాత్రింబవళ్ల కష్టపడుతున్నామని ప్రభుత్వాధికారులు కార్యదర్శులు సమాధానం ఇస్తున్నారు. గ్రామాలలో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్య చెప్పుకుందాం అంటే ఎంపీటీసీ లేరు సర్పంచి లేరు కార్యదర్శి చెప్పలేరు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు సమస్యలు పరిష్కరిస్తున్నారు. ప్రభుత్వం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికలు నిర్వహిస్తే తప్పా గ్రామాలలో సమస్యలు పరిష్కారం గ్రామాల ప్రజలు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేపర్ ప్రకటనల ద్వారా చెప్పటమే తప్ప ఆచరణలో పెట్టకపోవడం దురదృష్టకరం.

సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలి : సీఐ



నవతెలంగాణ - కొత్తూరు

నేరాలను అదుపు చేసినందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు దాతలు ముందుకు రావాలని కొత్తూరు సీఐ నరసింహారావు అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో జండాగూడెం గోవర్ధన్ గౌడ్ నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురళిగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కందుకూరు : చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కందుకూరు మండల కేంద్రంలో టంకరి రాంరెడ్డి కళ్యాణ మండపంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చదువులో ప్రతిభ కలిగిన విద్యార్థులకు రూ.2500 చొప్పున బీజేపీ మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరామ్‌యాదవ్, మహేశ్వర్ అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లబోలు నరసింహారెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మందపాండు, జిల్లా నాయకులు ఎగ్గిడి సత్తయ్య మండల ఉపాధ్యక్షులు సురసాని భూమి రెడ్డి, మండల నాయకులు ఇంద్రకంటి రవీందర్‌గౌడ్, కళ్లెం చెన్నారెడ్డి, చిలుకల రఘునందన్, సామల దయాకర్‌రెడ్డి, ఢిల్లీ అనిల్, నరసింహ, పాండు, ఆంజనేయులు, శ్రీశైలం నాయక్, రామకృష్ణ, ప్రదీప్‌రెడ్డి, మధు, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేరుకే టిఫిన్ సెంటర్లు, హోటళ్లు.. లోపలంతా సిట్టింగ్స్



నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో టిఫిన్ సెంటర్స్, హోటళ్లని బెల్ట్ షాపులుగా మార్చి తమ వ్యాపార రిత్యా జోరుగా సాగిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు అటువైపే కన్నెత్తి చూడటం లేదు బెల్ట్ షాపులలో మద్యం అక్రమ విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. మద్యం అక్రమ అభిప్రాయాలపై అందరికీ తెలిసినా కూడా ఎవరూ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. నియోజకవర్గంలో మద్యం అక్రమవిక్రయాలు జరుప కూడదని గతంలోఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశించినా అక్రమ విక్రయాల అలవాటు పడ్డ వారు విక్రయాలు మానుకోవడం లేదు.సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో అక్రమ విక్రయదారులు తమ దందాను మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. దాంతో మండలంలో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయి.హోటళ్లు, కిరాణా షాపుల యజమానులు తమ దుకాణ సముదాయాలలో ఎలాంటి జంకు, బొంకు లేకుండా తమ దందాను కొనసాగిస్తున్నారు. బెల్ట్ షాపులలో మద్యం అక్రమ విక్రయాలు జోరుగా కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ తమ పని అయిపోయిందన్నట్లుగా వ్యవహరిస్తున్నాడంతో విక్రయదారులు తమ అక్రమ దందాను దర్జాగా కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఎన్నిసార్లు వారికి ఆదేశాలు జారీ చేసినా అధికారులు, విక్రయదారులు తమ వైఖరిలో మార్పు తెచ్చుకోకపోవడంతో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయి.

ఘనంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినం



నవతెలంగాణ- గండీడ్

చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుకొండ విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకుల ఆధ్వ ర్యంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు రూ.2500 చొప్పున 11 చెక్కులకు సంబంధించిన రూ. 27500 రూపాయలను పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యలో చక్కటి ప్రతిభా కనబర్చి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండీడ్, మహమ్మదాబాద్ మండలాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మూస నరసింహ, జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, నరహరి రెడ్డి, రాజు, మండల ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్, యువ మోర్చా రవీందర్, కిసాన్ మోర్చా సంటెం వెంకటయ్య, ఎస్పీ మోర్చా సంతోష్ కుమార్, బూత్ కమిటీ అధ్యక్షులు రాజు, కేశవులు, భీమయ్య, శీను, నర్సింలు, మైబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ ఎల్ బీసీ టన్నెల్‌లో .. కార్మికుల గల్లంతుపై ఎంఎల్ఏ దిగ్భ్రాంతి



నవతెలంగాణ - నవాబ్ పేట

గత కొన్ని రోజులుగా ఎస్ ఎల్ బీసీ టన్నెల్‌లో కార్మికుల గల్లంతుపై తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర సహాయక బృందాలను రంగంలోకి దిగిన సందర్భంగా బుధవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మంత్రులతో కలిసి అక్కడ చేరుకుని పరిశీలించారు. కార్మికులు క్షేమంగా బయటపడాలని కోరారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలని కేంద్ర బృందాలు చాలా రిస్క్ తీసుకుని, ఇరికిపోయిన కార్మికులను బయటికి తీసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | ఫిబ్రవరి 27, 2025 | www.navatelangana.com

ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నిక




నవతెలంగాణ - వనపర్తి

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) వనపర్తి జిల్లా నూతన కమిటీని 11 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బి మల్లేష్, ఎం.ఆదిలు ఎంపికయ్యారు. ఎస్ఎఫ్ఐ జిల్లా రెండవ మహాసభలు జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాల్లో బుధవారంతో ముగిశాయి. రెండవ రోజు మహాసభ ఎనిమిది తీర్మానాలను ఆమోదించిందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా నూతన కమిటీనీ 11 మంది నాయకులతో ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నూతన జిల్లా కార్యదర్శిగా మరోసారి ఎం.ఆదిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బి.మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా రాఘవ, సహాయ కార్యదర్శిగా ఎం.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులుగా ఆంజనేయులు, వీరన్న నాయక్, మోహన్, రాజవర్ధన్, మల్లీశ్వరి, రమేష్, కార్తీక్ గౌడ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భగా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.మల్లేష్, ఎం.ఆది మాట్లాడుతూ నిరంతరం పేద విద్యార్థుల పక్షాన ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను ఐక్యం చేసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు కొనసాగిస్తూ వనపర్తి జిల్లాలో బలమైన విద్యార్థి సంఘంగా విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. పెంచిన మెస్ చార్జీలను అమలు చేయాలన్నారు.

యూజీసీ గైడ్‌లెన్స్ ముసాయిదా నిర్ణయం వెనక్కి తీసుకోవాలన్నారు. మహిళలకు, అమ్మాయిలకు రక్షణ చట్టాలు అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులు, టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. నూతనంగా ఏర్పడ్డ అమరచింత, చిన్నంబావి, రేవల్లి, మదనపురం మండలాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు జీఎంఆర్ పర్యటన



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలో నేడు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గోవింద హళ్లి, దంతనూరు, తిరుమలయ్యపల్లె, మదనాపురం, నెల్విడి, కొన్నూరు గ్రామాలలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించి, భూమి పూజలు, శంకుస్థాపనలు చేస్తారని వెల్లడించారు. మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలు, యువకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో బుధవారం ఉదయం చిన్నపాగా గట్టమ్మ మరణించడం జరిగింది. ఇటి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి కుటుంబాన్ని సందర్శించి, భౌతికకాయనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు యం.డి. రఫిక్ మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, శ్యాం కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహులు గౌడ్, మోహన్, సంగేపాగ వంశీ ,గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామలింగేశ్వర దేవస్థానానికి విరాళం



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానానికి విరాళంగా పి.సాయిబాబా (బ్యాంక్) గుడి నిర్మాణానికి రూ.50వేలు కమిటీ వారికి అందజేశారు. మహాశివరాత్రి పర్వదినం రోజున విరాళం అందించారు. శివస్వాములు సాయిబాబాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శివాలయానికి మాజీ ఎంపీటీసీ విరాళం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలోని శివాలయానికి మహాశివ రాత్రి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు, భాగంగా నిర్మాణం కోసం గ్రామ మాజీ ఎంపీటీసీ సూర్యవంశం ఈశ్వరమ్మ భర్త వెంకటయ్య శివాలయ దేవాలయం ఆలయ కమిటీ సభ్యులకు, నిర్వాహకులకు అందజేశారు. మాజీ ఎంపీటీసి భర్తకు ఆలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, కల్వరాల, తూముకుంట, సంగినేని పల్లి, గోపాల్ దీన్నే పలు గ్రామాలలోని శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా గ్రామాల ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా కబడ్డీ పోటీలు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో మార్చి 1 నుంచి నిర్వహించే చర్ల పరమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాలు గురించి అతిథి గృహం నందు విలేకరులతో మాట్లాడుతూ మార్చి 1, 2, తేదీలలో కబడ్డీ పోటీలు నిర్వహించబడునని, ఆసక్తి గలవారు ఈనెల 28వ తేదీ లోపు పేర్లు ఇవ్వాలని తెలిపారు.

ఎంట్రీ ఫీజు రూ.500, మొదటి బహుమతి రూ.20వేలు, రెండవ బహుమతి రూ.15వేలు, మూడో బహుమతి రూ.10వేలు, నాలుగో బహుమతి రూ.5వేలు ఇవ్వబడునని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ ఫోన్ నెంబర్ 9494019675 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వెంకట నరసింహారావు, కార్యదర్శి మణివర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాఘవ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా, తులసి రాజు, యం.డి.రఫీక్, సందేపాగా వంశీ, గడ్డం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న అంగన్వాడీ కష్టాలు

- ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
- ఆత్మకూరు, అమరచింత మండలాల పరిధిలో 25 ఖాళీలు



నవతెలంగాణ - ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయా పోస్టులకు గ్రీన్ సిగ్నల్ తెలిపింది. దీనితో ఆత్మకూరు ప్రాజెక్టులోని ఆత్మకూరు,అమరచింత మండలాల పరిధిలో దాదాపు 25 పోస్టులకు ఖాళీలు భర్తీ కానున్నాయి. ఆత్మకూరు మండలంలో టీచర్లు-3, ఆయాలు-10 మొత్తం -13 ఖాళీలు కలవు, అమరచింత మండల పరిధిలో ఆయాలు-9, టీచర్లు-3 ఖాళీలు ఉన్నాయి.

ఆత్మకూరు మండలంలో..

టీచర్ పోస్టులు-3, ఆయాలు-10, మేడపల్లి గ్రామంలో టీచరు, ఆయా రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖానాపురం 1 ఆయా పోస్టు, తిప్పడంపల్లి లో 2 కేంద్రాలకు ఆయాలు ఖాళీగా ఉన్నాయి. బాలకిష్టాపురం, రేచింతల, తూంపల్లి, మోట్లంపల్లి, మొదలగు కేంద్రాలలో ఆయాలు ఖాళీలు ఉన్నాయి.

అమరచింత మండలంలో..

3 టీచర్ పోస్టులు, 9 ఆయా పోస్టులు ఖాళీ గలవు. అమరచింత పట్టణంలో ఒక కేంద్రానికి టీచర్ పోస్టు ఖాళీగా ఉంది. అదే విధంగా పీజేపీ, ఈర్లదిన్నె, కేంద్రాలకు టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే విధంగా ఆయా పోస్టులు, అమరచింత పట్టణంలో 2, ధర్మపురం, నందిమల్లలో 2 పోస్టులు, ఈర్లదిన్నె, సింగంపేట, తూక్యా నాయక్‌తాండా, పీజేపీలలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అత్యధికంగా ఆయా పోస్టులు ఖాళీ అంగన్వాడీ కేంద్రాలలో ఎక్కువ కేంద్రాలలో (ఆయా) హెల్పర్ పోస్ట్‌లు ఎక్కువగా ఉన్నాయి. వయస్సు ఎక్కువగా కావడంతో అధిక మొత్తంలో ఆయాలు రిటర్మెంట్ కావడంతో ఖాళీలు ఏర్పనవి. నియామకాల ప్రక్రియ 2002లో ఈ ప్రాంతంలో ఏర్పడిన కేంద్రాలు. మొదటిలో స్థానిక ప్రజాప్రతినిధులు సూచించిన వారికి నియామకాలు జరిగినాయి. కానీ రాను రాను అమ్మకాలలో రాజకీయం ఎక్కువగా ఉన్నారా..? అంటూ నేరుగా ఆన్‌లైన్ ప్రక్రియ మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా నియమకాలు కొనసాగిస్తున్నారు. జిల్లా ఒక యూనిట్‌గా తీసుకొని జిల్లా ప్రాజెక్టు అధికారి నోటిఫికేషన్ జారీ చేస్తారు, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఒక కేంద్రానికి, ఒక్కొక రిజర్వేషన్ నిర్వహించడం జరుగుతుంది, ఆ గ్రామంలోని నివాసులై, ఆ కేటగిరికి చెందిన వారే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యా అర్హత అధికం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. విద్యార్హతలు మార్కులు ఎక్కువగా ఉన్నవారిని ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను గుర్తిస్తారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో దరఖాస్తుదారుల అత్యధిక విద్యార్హత, మార్కులు ఉన్న వారిని సర్టిఫికెట్ల పరిశీలన కొనసాగుతుంది. ఆ తదుపరి నియామక ప్రక్రియ నియామకం చేపడతారు. వీటిలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదు. చాలా కాలంగా చాలా కేంద్రాలలో ఆయా పోస్టులు ఖాళీగా ఉండటంతో అంగన్వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో వారి కష్టాలు త్వరలో తీరనున్నాయి. కేంద్రంలో టీచర్ ఒక్కరే ఉండటం వలన కార్యాలయాలలో సమావేశాలకు కేంద్రాలలో వంట నిర్వహణ ఒకరే చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అదేవిధంగా రానున్న ఎన్నికల దృశ్య ప్రభుత్వం బీఎల్ఓ విధులు కూడా నిర్ణయించడంతో అటు బీఎల్ఓ, ఇటు కేంద్రాల నిర్వహణతో సతమతమవుతున్న అంగన్వాడీ టీచర్లకు ఖాళీల భర్తీతో కొంత ఉపశమనం కలగనుంది.

నియామకాలు పకడ్బందీగా నిర్వహించాలి..



త్వరలో అంగన్వాడీ కేంద్రాలకు సిబ్బంది నియామకాలు పకడ్బందీగా రాజకీయ జోక్యం లేకుండా నిర్వహించాలని కోరుతున్నాను.

– బి.శ్రీహరి, ఏఐటీయూసీ, జిల్లా అధ్యక్షులు.

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి
- తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎప్పుడు కూడా అధికారంలోకి రాదు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

అవగాహన లేకుండా లోకల్ నాయకుల సమాచారంతో లోకల్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థి ఎన్నికల వ్యాయం పైన అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లాల చిన్నారెడ్డి విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ఎంపి ఎన్నికకు 95 లక్షలు ఖర్చు పెట్టాలి శాసనసభ ఎన్నికలకు 40 లక్షలు ఖర్చు పెట్టాలి జడ్పీటీసీ ఎన్నికకు లక్ష 60వేలు ఖర్చు పెట్టాలి. ఎంపీటీసీకి 80వేలు, సర్పంచ్ ఎన్నికలకు ఐదు నుంచి 6వేలు ఓటర్లు గ్రామానికి 2 1/2 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టాలని నియమాలు ఉన్నాయని, ఎన్నికలకు ఎలాంటిదని తెలుసుకోవాలని సూచించారు. మీరు అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎంత ఖర్చు పెట్టారు. అందరికీ తెలుసని, అది మరిచి ఈరోజు విమర్శలు చేయడం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి జీవన్ రెడ్డితో నాకు డబ్బులు వస్తున్నాయని ఆరోపణలు సరికాని ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలని ఆయన అన్నారు. బీజేపీ నాయకులు నారాయణ ప్రెస్ మీట్ పెట్టి వనపర్తి నియోజకవర్గం ఒకటి ఎమ్మెల్యే వర్గంగా, రెండు చిన్నారెడ్డి వర్గంగా ఏర్పడి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేయడం తగదని బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి ఎప్పుడు కూడా రాదని ఆయన అన్నారు. మార్చి 2న సీఎం రేవంత్ రెడ్డి రాకతో వనపర్తి నియోజకవర్గంలో వెయ్యి కోట్ల పనులకు ఎమ్మెల్యే, ఎంపీ శ్రీకారం చుట్టారని అంతకన్నా ఈ నియోజకవర్గానికి ఏ విధంగా అభివృద్ధి చేయాలో చెప్పాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రాక కార్యక్రమంలో అందరం పాల్గొంటూ విజయవంతం చేస్తామని ఆయన అన్నారు. గోపాల్‌పేట్ మార్కెట్ యార్డ్ విషయంలో మండల కేంద్రంలో పెడితే మండలం అభివృద్ధి చెందుతుందనె మార్కెట్ యార్డు పెట్టాలని సూచించానని దాన్ని తప్పుగా చిత్రీకరిస్తూ అడ్డుకుంటున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, పలికే పహాడ్ గ్రామ సర్పంచిగా సత్యశీల రెడ్డి పోటీ చేసే సమయంలో అభ్యర్థిగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారని, సుధాకర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి దగ్గర బంధు కావడంతో లోక్‌నాథ్ రెడ్డితో మాట్లాడి అతనిని విచిత్ర చేయించి ఏకగ్రీవం చేశామని ఆయన తెలిపారు. 2004లో ఎమ్మెల్యేగా నేను ఉన్న సమయంలో గోపాల్‌పేట్ 16 ఎంపీటీసీ స్థానాలలో ఎనిమిది కాంగ్రెస్, ఎనిమిది టీడీపీ గెలిచాయని అప్పటి టీడీపీ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే నాగన్ జనార్ధన్ రెడ్డి హాల్లో కూర్చున్న నా ప్రత్యేక చొరవతో ప్రభావతినీ ఎంపీపీగా చేశామని ఆ కృతజ్ఞత మరిచి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఒక ఆడబిడ్డ ఆవేశంగా మాట్లాడడం తప్పు అని, ఒక చెల్లెలుగా భావించి చెబుతున్న అలాంటి మాటలను మానుకోవాలని ఆయన సూచించారు. వనపర్తి నియోజకవర్గంలో 50 వేల సభ్యత్వాలు నా సొంత డబ్బుతో చెల్లించానన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డికి భయపడకుండా 2001లో 41 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ రాష్ట్రం కావాలని సోనియాగాంధీకి వినతి పత్రం ఇచ్చానని అప్పటి తెలంగాణ రాష్ట్ర మల్లె దశ ఉద్యమం మొదలైందని ఆయన అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో అత్యంతగా ఇష్టపడ్డ ఏకైక వ్యక్తి చిన్నారెడ్డి అనేవారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి కమ్మర్ మియా, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ డి.కృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, వనపర్తి మండల వైస్ ఎంపీపీ సురేష్, సీనియర్ నాయకులు బాబా, నాగార్జున, పరశురాములు నాయకులు ఉన్నారు.



బీసీ సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తాం



నవతెలంగాణ - వనపర్తి రూరల్

బీసీ సంక్షేమ అధికారి బేరం సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ అధికారిపై అవినీతి అక్రమాలపై రాష్ట్ర కమిషన్‌కు ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న చర్యలు మాత్రం తీసుకోలేదని విచారణకు వచ్చిన రాష్ట్ర అధికారి అవినీతి అధికారితో ములాఖాత్ అయ్యారన్నారు. రిపోర్టును బయట పెట్టకుండా ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మాకు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. వనపర్తి వైద్య కళాశాల హాస్టల్ అద్దె నిధుల దుర్వినియోగంపై పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్‌కు, బీసీ వెల్ఫేర్ కమిషనర్‌కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థినీల వసతి కోసం కేటాయించిన అద్దె నిధులను అధికారులు దుర్వినియోగం చేశారని, రూ.13లక్షల 780 ప్రభుత్వ నిధులు విడుదల చేయగా ఈ నిధులను చెట్ట విరుద్ధంగా స్వప్రయోజనాలకు మళ్ళించారని, ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, నిధుల దుర్వినియోగంపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 201 ఉత్తర్వులను సైతం అధికారులు తప్పుదోవ పట్టించాలని ఆయన ఆరోపించారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లేక విలవిలలాడుతుంటే బీసీ సంక్షేమ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడేవాళ్లు కళకళలాడుతున్నారని ఆయన అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కొండనాగుల జరిగిన అక్రమాలపై ఏసీబీ కేసు నమోదు చేశారు. కానీ కొంతమంది అవినీతి రాష్ట్రస్థాయి అధికారుల వల్ల బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డిని అక్రమంగా జిల్లా పదవి పొందారని ఆయన ఆరోపించారు. ఈయన అవుట్సోర్సింగ్ ఉద్యోగుల నుంచి రూ.50వేల లంచం తీసుకొని నియమించారన్నారు. ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు సేవలు అందించే ఉద్యోగులను తమ సొంత ఇంట్లో పని మనిషిగా కార్ డ్రైవర్‌గా నియమించుకున్నారని ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టాడని, బీసీ కార్పొరేషన్ నిధుల వడ్డీ డబ్బులు 25 లక్షలు స్వాహా చేశారని, వసతి గృహ భవనాన్ని మెడికల్ కాలేజ్ హాస్టల్‌కు అద్దెకు ఇచ్చారని, ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అవినీతికి పాల్పడ్డారని తగిన ఆధారాలతో సహా రాష్ట్ర కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే ఉన్నత అధికారులు చర్య తీసుకోకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ కార్యదర్శి సాయి కృష్ణ, రాకేష్, ప్రవీణ్ బీచ్పల్లి, రవీందర్, వేణుగోపాల్, రాజారెడ్డి, చరణ్ తేజ, గణేష్, శ్రీనివాస్, విద్యార్థులు ఉన్నారు.

రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి

శివరాత్రి పర్వదినం సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలోని స్వయంభు రామ లింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందూరు రామలింగేశ్వర స్వామి ఆల యానికి ఎంతో ప్రాశస్త్యం ఉందని, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్పవృక్షాలు మరెక్కడా లేవని ఆయన అన్నారు.



నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

13వ వార్డు రాంనగర్ కాలనీలోని శారదానగర్ కాలనీలో లో వోల్టేజ్ సమస్య ఉన్నందున వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చొరవతో మాజీ మున్సిపల్ కమిషనర్ పుట్టపాకల మహేష్, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి త్రీఫేస్ లైన్ ఏర్పాటు చేయించారు. ఈ పనికి సహకరించిన వనపర్తి ఏఈ రాజా గౌడ్‌కు లైన్‌మెన్ రామచంద్రయ్య, సీతారాములకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరశురాం, ప్రవీణ్ సాగర్, కాలనీవాసులు ఉన్నారు.

స్పీకర్‌కు స్వాగతం పలికిన ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



నవతెలంగా-ఆమనగల్

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని బుధవారం ఆమనగల్ సమీపంలోని మల్లప్పగుట్టపై వెలసిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

- పూజల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఆమనగల్

శివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆమనగల్, కడ్తాల్ మండలాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. మహిళలు, పురుషులు, యువతీ, యువకులు ఉపవాస దీక్షలతో శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమనగల్ మండలంలోని అయ్యసాగర్ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ త్రిపురాంతకేశ్వర- వీరభద్ర స్వామి ఆలయంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా కడ్తాల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఉన్న సత్యాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ధ్వజస్థంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పాలకుర్ల యాదయ్యగౌడ్, కర్నాకర్ గౌడ్, నారయ్యగౌడ్, జంగయ్యగౌడ్, రాములు, యాదయ్యగౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్యగౌడ్, యశ్వంత్ రెడ్డి, మహేష్, గౌతమ్, చందు, లక్ష్మణ్, రాఘవేందర్, శివ, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖం భూమి కబ్జా చేశారని ఫిర్యాదు



నవతెలంగాణ-అచ్చంపేట

మండల పరిధిలోని పలకపల్లి గ్రామంలో పాత చెరువుకు సంబంధించిన శిఖం భూమిని, ఇదే గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కబ్జా చేశారని గ్రామానికి చెందిన శేఖర్, రామస్వాములు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఎస్సీలకు చెందిన అసైన్డ్ భూమిని వారసత్వంగా పట్టా చేసుకోకుండా గ్రామానికి చెందిన అడపాల గోపాల్ రెడ్డి అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. అధికారులు గ్రామానికి వచ్చి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

జీవో నెం.60 ప్రకారం.. ల్యాబ్ టెక్నీషియన్లకు జీతాలు ఇవ్వాలి

- జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అధ్యక్షుడు శివగోపాల్ శర్మ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

జీవో నెంబర్ 60 ప్రకారం ల్యాబ్ టెక్నీషియన్లకు నెలకు జీతం రూ.19,500 ఇవ్వాలని జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అధ్యక్షులు రాంగోపాల్ వర్మ అన్నారు. ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ, బీఎస్సీ ఎంఎల్‌టీ క్వాలిఫికేషన్ ఉండి ప్రభుత్వం నిర్వహించిన అన్ని పరీక్షలో అర్హత సాధించిన అనంతరం అవుట్సోర్సింగ్ క్రింద ల్యాబ్ అటెండెంట్ గానియమించారన్నారు. జీవో 60 ప్రకారం జీతం రూ.19,500 ఇస్తామని ఆర్డర్ కాపీలో పొందుపరిచి రెండు నెలలు జీతాలు ఇచ్చారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం జీవో 920 తీసుకొచ్చి ఇస్తున్న జీతాలను తగ్గించి రూ.15,600 కుదించడం వల్ల తీవ్రమైన నష్టం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ డిపార్ట్మెంట్ గెజిట్‌లో పొందుపరిచిన అటెండెంట్ కూడా సెమి స్కిల్ వర్కర్స్ గుర్తించాలని జీవో 60 ప్రకారం సెమి స్కిల్‌కి రూ.19,500 ఇవ్వాలి. ప్రభుత్వం ల్యాబ్ టెక్నీషియన్‌గా గుర్తించాలి. ఇచ్చిన ఆర్డర్ ప్రకారం నెలకు రూ.19,500 ఇవ్వాలని ప్రభుత్వం తెచ్చిన 920 జీవోని సవరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్.పద్మ, రాష్ట్ర నాయకులు పి.అరుణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో హైదరాబాదు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ)కు రెండుసార్లు, జాయింట్ డైరెక్టర్స్ అనిత రెండు పర్యాయాలు వినతిపత్రం సమర్పించిన ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ ప్రిన్సిపాల్‌కు ఒకసారి, హైదరాబాదులో మెడికల్ అండ్ హెల్త్ చీఫ్ సెక్రటరీ రెండుసార్లు కలవడానికి పోతే కలవలేదు. ఫైనాన్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కలిసి సవివరంగా జీవోను సవరించాలని మాకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ కలిశాలమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పైన తెలిపిన ప్రకారం తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ల్యాబ్ టెక్నీషియన్, శ్రీనివాస్, వెంకటేష్, కృష్ణ, శ్రీకాంత్, శివప్రసాద్, వరుణ్, గౌసియా, బంగారయ్య అనురాధ, శివమ్మ, ఆంజనేయులు, మోసిన్ బాబా, రాముడు, ఈశ్వర్, శశిరేఖ, సురేష్, వీరబాద్ర, మోసిన్, ఫయాజ్ షాకీర్, సైదులు, అశోక్ తదితరులు ఉన్నారు.

పేదలకందిస్తున్న సేవలు అభినందనీయం

- వర్కాల సూర్యనారాయణ



నవతెలంగాణ-వంగూరు

డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీశైలంలో ఉచిత వైద్య శిబిరం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీల నిత్యాన్నదాన సత్రం ఆవరణలో పేదలకు, భక్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు తెలిపారు. ప్రతినెల శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీల నిత్యాన్నదాన సత్రం ఆవరణలో డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పేదలకు, భక్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులకు పంపిణీ చేస్తున్నట్లు సత్రం అధ్యక్షులు వర్కాల సూర్యనారాయణ తెలిపారు. డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శ్రీశైలం సత్రంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా మందులను ఎన్నో ఏండ్ల నుంచి ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సత్రం కార్యనిర్వాహక అధ్యక్షులు కర్నాటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జేరపు చంద్రశేఖర్, కార్యదర్శి పున్న శ్రీనివాస్, బి.బాల కృష్ణయ్య, ఓబులేస్, సత్రం మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి గోవింద మాంబ కళ్యాణం



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణ వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్‌లు సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ ఏర్పాటుచేసిన అన్నదానాలు కార్యక్రమాన్ని వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. కళ్యాణ వేడుకలు తిలకించేందుకు గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. కార్యక్రమంలో మనుమయ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, నిర్వాహకులు రాజయ్య, ఉప్ప ఆంజనేయులు, విజేందర్ రెడ్డి, రామాచారి, పాండు చారి, శ్రీనివాస చారి, పురుషోత్తమా చారి, సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల పడిపూజ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం శివస్వాము ల పడిపూజలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం శివస్వాములు మాజీ ఎంపీపీని శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ డి.బాలస్వామి, ఎంపీటీసీ రవి కుమార్, రవి, మాజీ వార్డ్ నెంబర్ బైరాముడు, జంగం పెద్దరాజు, సంగమల తిరుపతయ్య, చిన్న సుల్తాన్, సురేష్ గౌడ్, ఈరుగ డిండ్ల మల్లేష్, ముచ్చటోతు శంకర్, గురు స్వాములు, స్వాములు, నాయ కులు గ్రామ పెద్దలు చెన్నకేశవ భజనబృందం పాల్గొన్నారు.

యాపట్ల గ్రామ వాసి పబ్బతి శ్రీకృష్ణకు డాక్టరేట్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని యాపట్ల గ్రామానికి చెందిన దళిత యువకుడు పప్పతి శ్రీకృష్ణ కడు బీదరికంలో ఉన్న తన స్వయం శక్తి, పట్టుదలతో చదివి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అవార్డును పొందారు. పబ్బతి శ్రీకృష్ణ పేదరికంలో పుట్టిన చదువు ఎక్కడ ఆపకుండా తన స్థానిక గ్రామంలో ప్రాథమిక విద్య అభ్యసించి తర్వాత పై చదువులు హైదరాబాద్‌లో కొనసాగించి హైదరాబాద్‌లో జేఎన్టీయూ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ పూర్తి చేసి, బీఈడీ, ఇమిడి, ఎంఏ ఇంగ్లీష్ మీడియం పూర్తి చేశాడు. ఉస్మానియా యూనివర్సిటీలో ఓపెన్ కేటగిరి సీటులో హర్హత సాధించి పీహెచ్‌డీలో బయోటెక్నాలజీ డిపార్ట్మెంటులో జెనిటిక్స్ విభాగం అర్హత సాధించినందుకు ఈనెల 25న ప్రొఫెసర్ రోజా రాణి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవటం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నల్లమల్ల ప్రాంతంలోని యాపట్ల గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించి పై చదువులు చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, మండలానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చినం దుకు కుటుంబ సభ్యులకు ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకుడు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జాగ్రత్తలతో వేసవిలో ప్రమాదాలకు అడ్డుకట్ట

- ప్రమాదాలు నివారించడానికి మా సిబ్బంది సిద్ధంగా ఉన్నాం
- నవతెలంగాణతో అగ్నిమాపక శాఖ అధికారి





నవతెలంగాణ-అచ్చంపేట

వేసవికాలంలో ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ప్రమా దాలకు అడుకట్ట వేయవచ్చని అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ గౌడ్ తెలిపారు. వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణ పై నవతెలంగాణతో ఆయన చర్చించారు. అగ్నిమాపక శాఖ పరిధిలో ఉప్పునుంతల, లింగాల, బల్మూరు, అచ్చంపేట మండలాలు ఉన్నాయి. ఫైర్‌మెన్‌లు, హోంగార్డులు మొత్తం 17 మంది సిబ్బంది ఉన్నారు. షిఫ్టుల మాదిరిగా 24గంటలు విధులు నిర్వహిస్తారు. ఫైర్ ఇంజన్ 5వేల లీటర్ల సామర్థ్యం గల వెహికల్ అందుబాటులో ఉంది. వాటర్ సోర్స్ పుష్కలంగా ఉంది. అత్యవసర సమయంలో వినియోగించుకోవడా నికి 30వేల లీటర్ల సామర్థ్యం గల సంపు ఉందన్నారు. గల్లీలలో అగ్ని ప్రమాదం జరిగితే నివారించడానికి బుల్లెట్ వాహనం అందుబాటులో ఉందన్నారు. అమ్రాబాద్ అగ్ని మాపక కేంద్రంలో 12మంది సిబ్బంది విధులు నిర్వహిస్తు న్నారు. పదరా అమ్రాబాద్ రెండు మండలాలు ఉన్నాయి. గ్రామాలలో ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే 8712699375 ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జనాలు నివాసం ఉంటున్న ప్రాంతాలలో చెత్త నిలువలు, ఎండిన కలప(కట్టెల కుప్ప) లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రతకు చెత్త కలపలు బాగా ఎండి పోయి ఉంటాయి. అగ్ని ప్రమాదం జరిగిన సందర్భం లో మంటల వ్యాప్తి తీవ్రతగా ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే జనం నివాసం ఉంటున్న పరిసరాలలో చెత్త నిలువలు ఎండిన కలపలు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలలో రైతులు గడ్డివాములను ఇండ్ల మధ్యన నిల్వ చేయకూడదు. వ్యవసాయ పొలాలలో నిలువ చేసుకుంటే మంచిదని సూచించారు. ఆరుబయట వంటలు చేసుకున్నప్పుడు నిప్పును పూర్తిగా చల్లార్చాలి. అదేవిధంగా వేసవిలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలకు వినియోగిస్తారు. విద్యుత్తు వినియోగం అధికంగా ఉంటుంది. నాణ్యత గల వైర్లు వినియోగించడం వల్ల అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. పాఠశాలలలు, ఆస్పత్రులలో అగ్గిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి. వంట గదిలో సాధ్యమైనంత వరకు ఒకే సిలిండర్ ఉండే విధంగా చూసుకోవాలి. అగ్ని ప్రమాదాలు నివారణపై ప్రజలకు నా శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే తమకు ఫోన్ చేయాలని సూచించారు. అదేవిధంగా మంటలను ఆపడానికి స్థానికంగా ఉన్న వనరులను ఉపయోగించాలన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో మంటల వ్యాప్తి విస్తరించకుండా ఇసుక, మట్టి, పోయడం వల్ల మంట తీవ్రత తగ్గుతుందన్నారు.

ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

- ఆలయాల్లో భక్తుల కిటకిట







నవతెలంగాణ-కోడేరు

మహా శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో భక్తుల కిటకిట నెలకొంది. బుధవారం మహా శివరాత్రి కావడంతో ప్రతి ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.దీంతో ప్రతి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. అదేవిధంగా మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కిక్కిరిసిన ఆలయాలు...

కొల్లాపూర్ : మహాశివరాత్రి కావడంతో కొల్లాపూర్ సమీపంలోని కృష్ణా నది పరివాహక ప్రాంత సమీపంలో సోమశిల గ్రామంలో మహిళలు ఉదయాన్నే వెళ్లి నదిలో స్నానాలు చేసి ఆలయాన్ని సందర్శించుకున్నారు రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణం కొల్లాపూర్ పట్టణంలోని శివాలయంలో భక్తులు పోటెత్తారు రాత్రి 12 గంటలకు శివ పార్వతుల కళ్యాణం నిర్వహించారు ఈ కళ్యాణాలకు మహిళలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు

పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం..

తెలకపల్లి : మండల కేంద్రం, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అశేష జనవాహిని మధ్య వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, గురు స్వాములు, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సాగిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు..

పెంట్లవెల్లి : మండలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంచాలకట్టలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు శివలింగ రూపాన్ని దర్శించుకున్నారు. పూల మాలలతో, మామిడి తోరణాలతో ఆలయం అందంగా రూపుదిద్దుకుంది. కోలాటాలతో ఆటపాటలతో చిన్నారులు ఆలయ ప్రాంగణంలో సందడి చేశారు.

తాడూర్ : తాడూరు మండల పరిధిలో మహా శివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయాలను అలంకరించి మహిళలు, పిల్లలు భక్తిశ్రద్ధలతో శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో శివాలయం దగ్గర అసాములు ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీశైలానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన దేవాలయాలు..

పెద్దకొత్తపల్లి : మహాశివరాత్రి సందర్భంగా దేవుని తిరుమలాపూర్, పెద్దకొత్తపల్లి, మరికల్, ముష్టిపల్లి, సాతాపూర్, చంద్రకల్, కల్వకోల్ తదితర గ్రామాలలోని మహాశివరాత్రి సందర్భంగా భక్తులు దేవాలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో శివలింగానికి పాలాభిషేకం చేశారు. దేవుని తిరుమలాపూర్ గ్రామంలో జరిగే జాతర చివరి రోజు కావడంతో శివాలయం, వెంకటేశ్వర ఆలయానికి మండలంలోని ప్రజలే కాక కోడేరు, వనపర్తి గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మహిళలు ఉపవాస దీక్షను కూడా చేసి శివునికి పాలాభిషేకం చేసి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా మరికల్ గ్రామంలో మహా శివ రాత్రి పర్వదినం సందర్భంగా గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శివాలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేసినట్లు గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, మారోజు నరేంద్ర చారి, పుట్ట రాములు, మాజీ వార్డ్ నెంబర్ పుట్ట చిన్నయ్య, కృష్ణయ్య, శివ స్వాములు ప్రజలు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండలంలో వివిధ గ్రామాలలో బుధవారం మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో ఉన్న శివాలయ దేవాలయాలలో ఉపవాసాలు ఉండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఉన్న శివాలయ దేవాలయంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ దంపతులు శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అనంతరం దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లలు, ట్రాక్టర్లతో ప్రదక్షిణలు నిర్వహించారు. అలాగే అమ్మపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు బోనాలు నిర్వహించరు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.



ఉమామహేశ్వరంలో భక్తుల రద్దీ

- కొండపైకి ఆర్టీసీ బస్సు సౌకర్యం



నవతెలంగాణ-అచ్చంపేట

మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రీశైలం ఉత్తర ద్వారంగం పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వర క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి, నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ, హైదరాబాద్, కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు శివ స్వాములు ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. నారికేళం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. అచ్చంపేట ఆర్టీసీ డిపో నుంచి నేరుగా కొండపైకి బస్సు సౌకర్యం కల్పించారు. ఉమామహేశ్వరం రోడ్డు వాహనాలతో రద్దీగా ఉంది. అక్కడక్కడ ట్రాఫిక్ జామ్‌తో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన ప్రముఖులతో పాటు సాధారణ ప్రజలు మహాశివరాత్రి పురస్కరించుకొని అభిషేకాలు నిర్వహించారు. అలయ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులకు కావలసిన సౌకర్యాలు వసతులు కల్పించారు.

గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం



నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో స్థానిక గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగా గౌరీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కే.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా దేవాలయంలో ప్రధాన అర్చకుల చేత శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వ హించుకు న్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నర సింహ, సంఘం నాయకులు కృష్ణయ్య, లింగమయ్య, బుచ్చయ్య, గ్రామంలోని ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గుండాల అంబ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో అపశృతి

- గుండాల కోనేరులో నీట మునిగిన జేపీ నగర్ గురుకుల విద్యార్థి
- వెలికి తీసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న దేవాదాయ, పోలీసు, అగ్నిమాపక, అధికారులు
- దేవాదాయ, పాలకమండలి భద్రత వైఫల్యంతోనే ప్రమాదం జరిగిందని భక్తుల ఆరోపణ



నవతెలంగాణ-వెల్దండ

వెల్దాండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబా రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం మున్ననూర్ గ్రామానికి చెందిన పెరుమల్ల ఒమేష్(17) అనే విద్యార్థి గుండాల కోనేరులో స్నానం చేసేందుకు వెళ్ళి గల్లంతైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఒమేశ్ కల్వకుర్తి మండలం జేపీ నగర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు వసతి గృహ స్నేహితులు నలుగురితో కలసి గుండాలకు వచ్చి ఒమేష్ ఆనంద్, సందిప్‌లతో కలిసి కోనేరులో స్నానం చేసేందుకు వెళ్లారు. కోనేరులో ఒమేష్, సందీప్‌లు ఒక్కరిగా నీటిలో మునిగిపోతుండగా సమీపంలో ఉన్న ఓ భక్తుడు సందీప్‌ను చేయిపట్టి బయటకు లాగగా ఒమేశ్ అప్పటికే నీటిలో మునిగిపోయినట్లు వారు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు, దేవాదాయ శాఖ వెంటనే అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందజేసి సహాయక చర్యలు చేపట్టారు. కోనేరు నీటిలో ఎంతవెతికిన ఒమేశ్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో కోనేరులో నీటిని తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేసి రాత్రి వరకు నీటిని తొడుతూ ఏకధాటిగా తోడేస్తున్నారు.

దేవాదాయ, పాలకమండలి భద్రత వైఫల్యంతోనే ప్రమాదం జరిగిందని భక్తుల ఆరోపణ..

మరో దక్షణ కాశీగా పేరు ప్రసిద్ధి చెందిన గుండాల అంబా రామలింగేశ్వర స్వామి కోనేరులో పవిత్ర స్నానం ఆచరిస్తే కాశీలో స్నానం చేసిన పుణ్యఫలం దక్కుతుందని ఇక్కడి భక్తుల నమ్మకం. ప్రతి సంవత్సరం శివరాత్రి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. తూతు మాత్రంగా దేవాదాయ శాఖ అధికారులు, పాలకమండలి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేస్తుంటారని భక్తులు ఆరోపణలు చేస్తుంటారు. ప్రతి సంవత్సరం భక్తుల రద్దీ పెరుగుతున్న దేవాదాయ శాఖ అధికారులు జాతర ఏర్పాట్లలో నిర్లక్ష్యంగా వివరించడం వల్లనే భద్రతా వైఫల్యం కారణంగా కోనేరులో నీట మునిగి విద్యార్థి గల్లంతయ్యే పరిస్థితి దాపురించిందని పలువురు భక్తుల ఆరోపిస్తున్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా కోనేరును శుద్ధి చేయాల్సిన అవసరం ఉంది. శుద్ధి చేయకపోవడం, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, అక్కడ భద్రతా సిబ్బంది లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని పలువురు మండల వాసుల ఆరోపిస్తున్నారు. భద్రతా సిబ్బంది ఉన్నట్లయితే వారు చెరించేవారని, చివరికి హెచ్చరిక బోర్డులు ఉన్న ఆ విద్యార్థులు ఈత రాకుండా కోనేరులోకి వెళ్లే సాహసం చేయకపోయేవారని పలువురు పేర్కొంటున్నారు. పండగ పూట ఓ కుటుంబంలో విషాదం నింపడానికి ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికార యంత్రాంగం, పాలకమండలి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దృష్టి సారించి మరోసారి ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా నాకు చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు సూచిస్తున్నారు.

సహాయక చర్యలు పరిశీలించిన ఎమ్మెల్యే..

కోనేరులో గల్లంతైన విద్యార్థి ఒమేష్ కోసం గాలింపు చర్యలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించి గల్లంతైన విద్యార్థి ఆచూకీ కోసం అన్ని ఏర్పాట్లు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అలాగే కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు కోనేరులో జరుగుతున్న సహాయక చర్యలను పరిశీలించారు. అలాగే వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, జీవుడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల జంగయ్య యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ సందీప్ రెడ్డి, వైస్ చైర్మన్ అరుణ్, నాయకులు సంఘటన స్థలంలోని ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించడంతోపాటు వారికి అవసరమైన ఏర్పాట్లను చేశారు.



IN THE COURT OF THE XVI ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE AT: SHADNAGAR, RANGA REDDY DISTRICT
O.S.No.22 of 2024
(Old O.S. No. 406 OF 2022)
BETWEEN:
Sri.Amme Sathaiah & Others ...Plaintiffs
AND
Sri.A.Deva Reddy & Other ...Defendants
To,
(D-10) Sri.Dappili Shaker Reddy S/o Late Dappili Ranga Reddy, aged about 47 years, Occupation: Teacher, R/o H.No. 4-166/1, Vidyanagar colony, Achampet, Nagar-Karnool District, T.S., 509375,
(D-11) Sri.Dappili Ravinder Reddy S/o Late Dappili Ranga Reddy, aged about 45 years, Occupation: Business, R/o H.No. 4-166/1, Vidyanagar colony, Achampet, Nagar-Karnool District, T.S., 509375.
Please take notice that the plaintiffs filed the above suit for suit for specific performance against A.Devareddy & Others wherein the defendant no. 3 Ranga Reddy was your father and who died leaving behind you both as his legal heirs and successors therefore you have been added as party defendants no. 10 & 11 in the said suit and the same is posted to 03-03-2025 for your appearance either in person or through your counsel at 10:30 A.M in the morning before the Hon'ble XVI Additional District & Sessions Judge, at Shadnagar, Ranga Reddy District falling which the matter will be heard in your absence as per law.
//BY ORDER OF THE COURT//
M/S.M.ANAND RAO
Y.SRINIVAS, Laxma Reddy, Advocates
Off: 1-8-1/A/2/A&B, 1st Floor, Opp. Sri Uday Sal Medical Hall, Baghlingampally 'X' Roads, Hyd-44. Ph: 092461 92948, 08121 000 558

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ కూడలీలో బుధవారం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్ రాజు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోస పూరిత ఆశలకు గురికారాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవిం చి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏక్కువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని, వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించ వలెనని, వాహన దారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్లను ఎక్కించుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ట్రాఫిక్ పోలీసులు రాజు, ఆంజనేయులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ - గట్టు

శివరాత్రి పండగ సందర్భంగా మండలం బల్గెర గ్రామంలో ఏర్పాటుచేసిన సందెరాళ్ల పోటీల్లో గెలుపొందిన వారు మొదటి బహుమతి గిరపగల హనుమంతు రూ.4016,రెండోవ బహుమతి, నరసింహ రూ.3,016, మూడో బహుమతి జగదీష్, తిమ్మప్ప, రూ. 2016, నాలుగోవ బఘుమతి హనుమంతు రూ.1516, అలానే, మిగతా 8 మందికి రూ.500ల చొప్పున గ్రామ పెద్దలతో కలిసి బాసు గోపాల్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బసప్ప, బత్తలయ్య, నరసప్ప, ముక్కరయ్య, గిరప్ప, కురువ చంటి, బాసు వీరన్న, బాసు నరసింహ, గుడిసె విరేష్, పోతుల రాజు, రెడ్డి గల వీరేష్, గుడిసె తిమ్మప్ప, బుగనగాల హనుమంతు, చేన్నప్పగాల రామకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామికి వెండిముఖ కవచం



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రానికి చెందిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గట్టు గ్రామంలోని కీ'శే " ఆర్.ఎం.పి డాక్టర్ చిన్న బస్వరాజు కుమారులైన ఎం శివసాయిప్రసాద్,టీచర్,ఎం ఉదయ్ కుమార్ కానిస్టేబుల్‌లు వీర భద్రేశ్వరాలయంలోని వీరభద్రేశునికి వెండితో చేయించిన ముఖ కవచంను గ్రామంలో ఊరేగించి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గట్టు శివ స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వీర సావర్కర్‌కు ఘన నివాళి



నవతెలంగాణ- నారాయణపేట

స్వతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వీర సావర్కర్ కూడలీలో ఆయన విగ్రహానికి బీజేపీ, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఏరా సావర్కర్ పాత్రను కొనియాడారు. జైలు జీవితం గడిపిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.

భౌతికకాయానికి నివాళి



నవతెలంగాణ - గట్టు

మండలం మండలంలోని రాయపురం గ్రామానికి చెందిన కురువ భీమన్న, సల్కాపురం గ్రామానికి చెందిన దేవునిపల్లి నాగమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు బుధవారం వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సామేలు , రాజు నాయుడు , బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సర్టిఫికెట్ల సూత్రధారి అరెస్ట్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నకిలీ సర్టిఫికెట్ల సూత్రధారి మిర్యాలగూడకు చెందిన మాజీ ప్రిన్సిపాల్ బాలకృష్ణను గద్వాల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మొగిలయ్య మాట్లాడారు. ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇంకా నకిలీ సర్టిఫికెట్లు వ్యవహారం విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అతని నుంచి ఇంటర్మీడియట్ బీసీ (ఏ) సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

అందని బిల్లులు ..!

- అప్పుల్లో కూరుకుపోయి..
  ఆర్థిక ఇబ్బందుల్లో మాజీ సర్పంచులు
- చేసిన పనులకు ఏడాదైనా బిల్లులు
  చెల్లించని వైనం
- ఆందోళనలో తాజామాజీ సర్పంచ్‌లు
- బిల్లులు మంజూరు చేయాలని వేడుకోలు



నవ తెలంగాణ - ఊట్కూర్

గత ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా తాజామాజీ సర్పంచ్‌లు అప్పు చేసి అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేశారు. మండలంలోని చాలా గ్రామా లలో సర్పంచులకు చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు కాలేదు. దీంతో చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అసలు తీర్చలేక సంవ త్సరం కాలం నుంచి ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల భారంతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ కాలం విలదీస్తున్నామని తాజామాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదవి కాలం ముగిసి ఏడాది కావస్తున్న పాత బకాయిలు జాడలేదని మాజీ ప్రజాప్రతినిధులు (సర్పంచ్‌లు) వాపోతున్నారు. పదవి కాలం ఉన్న సమయంలోనే నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నూతన ప్రభుత్వం వస్తే తమ బిల్లులు వస్తాయని ఎంతో ఆశగా ఎదురు చూశాం. చేసిన పనుల బిల్లులు మంజూరు చేయాలని అనేకసార్లు ఎమ్మెల్యేలు, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినా పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు మోక్షం లేకపోవడంతో మాజీ ప్రజాప్రతినిధులు (సర్పంచులు) అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి వీటిలో 23 తాజా మాజీ సర్పంచులు ఉన్నారు వీరిలో ఎక్కువ శాతం గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన లక్షల్లో బిల్స్ రావాల్సింది ఉందని పలువురు మాజీ సర్పంచ్ ఆందోళన చెందుతున్నారు తమ రావలసిన బిల్లులు చెల్లించి తమకు అప్పుల భారీ నుండి కాపాడాలని ప్రభుత్వానికి కోరుతున్నారు

చేసిన పనులకు మంజూరుకాని బిల్లులు..

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో గతంలో పల్లె ప్రకృతి వనరులు డ్రైనేజీలు రహదారులు తదితర అభివృద్ధి పనులు సర్పంచులు చేపట్టారు ఎస్ ఆర్ జి ఎస్ పథకం కింద స్మశాన వాటికలు గ్రామపంచాయతీ భవనల నిర్మాణం పూర్తి చేయటం నర్సరీల కు లక్షలు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసి బిల్లులు కోసం ఏడాది నుంచి ఎదురుచూసే పరిస్థితి నెలకొన్నదని పెద్ద జట్రం తాజా మాజీ సర్పంచ్ కథలప్ప మల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాణిక్యమ్మ తోపాటు తదితర గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు వాబోతున్నారు సంవత్సరం కాలం నుండి బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని పేర్కొంటున్నారు అప్పుల బాధను తట్టుకోలేకపోతున్నామని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు వాబోతున్నారు

నిరాశే మిగిలింది..

ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ పదవి కాలం పూర్తయి ఏడాది అవుతున్న ఇప్పటివరకు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఐదేళ్ల సర్పంచ్ పాలనలో అప్పులే తప్ప సర్పంచ్ గా తృప్తి నివ్వలేదని మండలంలోని పలువురు తాజామాజీ సర్పం చులు వాపోతున్నారు. అప్పులు చేసి గ్రామపంచాయతీలను అభివృద్ధి చేశామని పేర్కొంటున్నారు. గత ప్రభుత్వం చేయించిన అభివృద్ధి పనులతో అప్పులే మిగిలిపోయాయని పేర్కొంటున్నారు. అప్పులు మిగిలిపోవడంతో సర్పంచ్ పదవికి అర్థం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ ఆదేశాల మేరకు.. పనులు చేసినప్పటికీ ఇప్పటివరకు రికార్డులు కావటం లేదని దీంతో పెండింగ్ బిల్లులు తాజా మాజీ సర్పంచ్ లకు భారంగా మారాయని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తాజామాజీ సర్పంచులు కోరుతున్నారు.

పాత బిల్లులు చెల్లించాలి ..

గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు దాదాపు రూ. 16 లక్షల వరకు రావాల్సింది ఉంది. ఏడాది అవుతున్న బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పాత బకాయిల బిల్లులు మంజూరు చేయాలి. తాజామాజీ సర్పంచ్‌లను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

- కథలప్ప, తాజా మాజీ సర్పంచ్,పెద్ద జట్రం.



చేసిన పనులకు బిల్లులు చెల్లించాలి..

గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం 20 లక్షలు మంజూరు కాగా పనులు చేపట్టి ప్రారంభోత్సవం చేశాం. ఎస్ ఆర్ ఈ జీఎస్ పథకం కింద గ్రామంలో దాదాపు రూ.15 లక్షలతో సీసీ రోడ్లు వేశాం. గ్రామంలో ఇతర అభివృద్ధి పనుల నిమి త్తం రెండు లక్షలు ఖర్చు చేశాం. మొత్తం దాదాపు రూ. 37 లక్షలు పనులు చేపట్టాలం. బిల్లులు మంజూరు చేయాలి.

- మాణిక్యమ్మ(తనయుడు కథలప్ప) మల్లేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్.



పీహెచ్‌సీలో పోస్టులు ఖాళీ..

- అంబులెన్స్ సౌకర్యం కరువు
- ఇబ్బందుల్లో రోగులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం వైద్య శాఖకు కోట్లు కేటాయించి రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని ప్రభుత్వం చెప్తున్న మరోపక్క ఊట్కూర్ ప్రభుత్వ పీహెచ్‌సీలో పూర్తిస్థాయిలో పోస్టులు భర్తీ కాక నెలల తరబడి ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఖాళీగా పోస్టుల కారణంగా పీహెచ్‌సీలో డాక్టర్ , సిబ్బందిపై కొంత మేరకు పని భారం ఎక్కువవుతున్నట్లు తెలుస్తోంది , ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టుతో పాటు ఖాళీగా ఉన్న సిబ్బందిని నియమించాలని స్థానికులు కోరుతున్నారు. పీహెచ్‌సీలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇద్దరు డాక్టర్‌లు ఉండాల్సిందిగా ఓకే మహిళా డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ పోస్ట్ ఖాళీగా ఉంది. నలుగురు స్టాఫ్ నర్స్ ఉండాల్సి ఉండగా వీటిగ్గానూ ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉన్నారు. ఫార్మసిస్ట్ డిప్యూటేషన్ పై డీఎంహెచ్‌ఓ కార్యాలయంకు వెళ్లినట్లు సమాచారం హెల్త్ అసిస్టెంట్ ఒక పోస్ట్ ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ఊట్కూర్ పీహెచ్‌సీ పరిధిలో ఊట్కూర్ (ఎ) ఊట్కూర్(బి) కొల్లూర్ పగిడి మారి గ్రామాలలో వైద్య సబ్ సెంటర్ లు ఉన్నాయి. సబ్ సెంటర్‌లో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది ఉన్నట్లు వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు.

అంబులెన్స్ సౌకర్యం కరువు

ఊట్కూర్‌లో పీహెచ్‌సీకి ఇప్పటివరకు అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర సమయంలో రోగులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి. ఊట్కూర్ పీహెచ్‌సీకి అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు గత నాలుగు నెలల క్రితం ప్రచారం జరిగింది. దాదాపు పీహెచ్‌సీ ఏర్పడినప్పటి నుంచి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో రోగులు అత్యవసర సమయంలో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించే పరిస్థితి. ఇప్పటికైనా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి స్పందించి పీ హెచ్‌సీకి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పీహెచ్‌సీకి వచ్చే రోగులు..

ఊట్కూర్ పీహెచ్‌సీలో నిత్యం పేషెంట్లు (రోగులు) వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకుని వెళుతుంటారు . నెలలో దాదాపు 5 నుంచి 10 (డెలివరీలు) కాన్పులు అవుతున్నట్లు డాక్టర్ పేర్కొంటున్నారు. ప్రతి నిత్యం ఓపీ పేషెంట్లు (రోగులు) దాదాపు 70 నుంచి 80 మంది వస్తుంటారు. సోమవారం దాదాపు 90 మంది నుంచి 110మంది వరకు రోగు లకు డాక్టర్ సంతోషి పరిశీలించి అవసరం ఉన్న వారికీ టెస్టులు చేసి మందుల ను రాసి ఇవ్వటంతో వారికి కావలసిన మందులను దవఖానాలోనే అంది స్తున్నారు. పీహెచ్‌సీలో అన్ని రకాల టాబ్లెట్స్ , సిరఫ్‌లు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి మందుల కొరత లేదని డాక్టర్, వైద్య సిబ్బంది తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి..



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి చేయడం జరుగు తుందని డాక్టర్ సంతోషి అన్నారు. అందుబాటులో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉన్నాయని పేర్కొన్నారు. వైద్య పరీక్షలకు వచ్చిన వారికి ఎండతో కలిగే నష్టాలు, వడదెబ్బ నివారణ, వడదెబ్బతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతు ంద న్నారు. పీ హెచ్‌సీలో ఏర్పడిన ఖాళీల విషయం ఎప్పటికప్పుడు జిల్లా అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తున్నట్లు పేర్కొన్నారు . తాను ఇక్కడికి వచ్చి దాదాపు రెండు నెలలు అవుతుందని తెలిపారు.



ఘనంగా శివపర్వతుల కల్యాణం



నవతెలంగాణ - ధరూర్

మహాశివరాత్రిని పురస్కరించుకొని ధరూర్ మండలం పార్చర్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన శివపార్వతుల కల్యాణ మహోత్సవంతో మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితతిరుపతయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమెతో పాటు మధుసూదన్ బాబు, పటేల్ శ్రీని వాసులు, చిన్నపాడు ఆంజనేయులు, చింతరేవుల సురేష్, సీసాల వెంకట్రాంరెడ్డి, లతీపురం వెంక‌ట్రాంరెడ్డి, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పరిచర్ల అంజి , సురేష్ జమ్మిచెడు, జమ్మిచెడు ఆనంద్, కొండపల్లి ఈశ్వర్, తిమ్మప్ప, ఆంజనేయులు, బాడేన్న, ఎద్దుల ఆంజనేయులు, లజ్జల సౌరన్న, నాయినీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా శివరాత్రి



నవ తెలంగాణ - ఊట్కూ ర్

మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో బుధవారం ఘనంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించుకున్నారు. కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న ఈడ్లూర్‌లోని శ్రీశ్రీశ్రీ శంకర్ లింగేశ్వర స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఊట్కూర్ తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలోని దేవాలయలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దేవుని కృప కటాక్షాములు ప్రతి ఒక్కరిపై ఉండాలని విద్య ఉద్యోగం ఉపాధి పాడి పంటలు వ్యాపారములు రంగాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి లింగం డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ లక్ష్మణ్ చందాపురం రవికుమార్. దత్తు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి ఉత్సవాలు

- జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలకు పోటెత్తిన యాత్రికులు



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలోని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బాల బ్రహ్మేశ్వర ఆలయంలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా జ్యోతి ప్రజ్వలన..

రాత్రి 12 గంటలకు బాల బ్రహ్మేశ్వర ఆలయంలో శివ స్వాములు ఆకాశజ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రం నుంచి యాత్రికులు హాజరయ్యా రు. జాగారణలో భాగంగా యాత్రికులకు కాలక్షేపానికి గాను సాంస్కృతిక, పౌరాణిక కార్యక్రమాలు నిర్వహించారు.

జోగులాంబ బాలబ్రహ్మేశ్వరుల కళ్యాణం..

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర లకు తెల్లవారుజామున రెండు గంటలకు శాంత కళ్యాణం నిర్వహి ంచారు. శివరాత్రి పూజా కార్యక్రమంలో ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన యాత్రికులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ, వివేకానంద యూత్ ఆధ్వర్యంలో పప్పు సెనగ గుగ్గిళ్ళు, అరటి పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్య అధికారులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.



